క్లుప్తంగా

రేపు గురుపౌర్ణమి వేడుకలు

మోతీనగర్: మూసాపేట డివిజన్ పాండురంగనగర్‌లోని ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో సోమవారం గురుపౌర్ణమి మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి జీఏకే కృష్ణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గురుపౌర్ణమి సందర్భంగా కాకడ హారతి, పంచామృతాభిషేకం, నూతన వస్త్రాలంకరణ, సామూహిక సాయి సత్యవ్రత పూజలు, అన్నదాన సమారాధన, సంధ్యా హారతి, భజన పల్లకీ సేవలతో వేడుకలు ముగుస్తాయని తెలిపారు.

జన్మదిన వేడుకలు



సురభి రవీందర్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నరేష్ తదితరులు

ఆల్విన్‌కాలనీ: తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు సురభి రవీందర్‌రావు జన్మదినవేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొరదాల నరేష్, ఎం. రవికుమార్ హాజరై రవీందర్‌రావుతో కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, నరేందర్‌రెడ్డి, స్రవంతి, దుర్గాప్రసాద్, రామకృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

జ్యువెలరీ కౌంటర్ ప్రారంభం



కౌంటర్‌ను ప్రారంభించిన డాక్టర్ సాహితి తదితరులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి వై జంక్షన్‌లోని ది చెన్నై సిల్క్స్ ఆవరణలోని శ్రీకుమారన్ తంగమాలిగై గోల్డెన్ డైమండ్స్‌లో జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా శ్రీ గోర్సట్ జ్యువెలరీ కౌంటర్‌ను శనివారం ప్రారంభించారు. ఈ కౌంటర్‌ను డాక్టర్ సాహితి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఏజీఎం ఆర్.మహేష్, బ్రాంచ్ మేనేజర్ ఆర్. శర్వనన్, మేనేజర్లు వినయ్, అసిస్టెంట్ మేనేజర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వరద నీటి కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



పనులను పరిశీలించిన కార్పొరేటర్

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో చేపడుతున్న వరద నీటి కాలువ పనులను శనివారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వరద నీటి కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. హైదర్‌నగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. జీహెచ్‌ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, బీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాములుకు సన్మానం

బాలానగర్: కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుతాడి రాములుని శనివారం ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. సతీష్ గౌడ్ మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీ సభ్యులు సమన్వయంతో ముందుకు సాగుతూ, రైతులు, వ్యాపారవేత్తల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు భిక్షపతి, సుదర్శన్‌రెడ్డి, అఫ్జల్, శివశంకర్‌గౌడ్, బస్వరాజ్, బద్రిశంకర్, విశ్వనాథ, యాదగిరి పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



వైద్యులను, సిబ్బందిని సన్మానిస్తున్న మాధవరం కాంతారావు తదితరులు



వేడుకల్లో సివిల్ జడ్జి భవాని, ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ కిశోర్ బి. రెడ్డి తదితరులు

మోతీనగర్: జాతీయ వైద్యుల దినోత్సవంసందర్భంగా శనివారం వివేకానందనగర్ ఉన్నత ప్రాథమిక ఆరోగ్య ఆస్పత్రి వైద్యులు, సిబ్బందికి కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ప్రాణాల్ని కాపాడటానికి అహర్నిశలు పనిచేసే వైద్యుల సేవలకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమన్నారు. కరోనా మహమ్మారి సమయంలో వైద్యులు అందించిన సేవల గురించి ఎంత చెప్పినా తక్కువేనని పేర్కొన్నారు.

కేపీహెచ్‌బీకాలనీలో..

కేపీహెచ్‌బీకాలనీ: డాక్టర్స్ డే సందర్భంగా కేపీహెచ్‌బీకాలనీ రమ్యా గ్రౌండ్స్ వద్ద కట్టా వారి సేవా కేంద్రం నిర్వాహకులు, రోడ్డు నెంబర్-1లోని మై హెల్త్ హాస్పిటల్ డాక్టర్ కల్యాణ్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సేవా కేంద్ర నిర్వాహకుడు కట్టా నరసింగరావు మాట్లాడుతూ.. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మై హెల్త్ హాస్పిటల్ వారు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ టీం అన్వేష్, మల్లికార్జున, యార్లగడ్డ రవికాంత్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రాణాలు నిలబెట్టేది వైద్యులే...

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి అమోర్ ఆస్పత్రిలో డాక్టర్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, రంగారెడ్డి జిల్లా ఎనిమిదో అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ బొమ్మతి భవాని పాల్గొని మాట్లాడుతూ ఆపత్కాలంలో రోగుల ప్రాణాలు కాపాడేది వైద్యులేనన్నారు. ఆస్పత్రి ఆర్థో అంకాలజీ సర్జరీ నిపుణులు డాక్టర్ కిశోర్ బి. రెడ్డి మాట్లాడుతూ.. వైద్యులు తమ వ్యక్తిగత జీవితాలను సైతం వదిలిపెట్టి రోగుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నిరంతరం కష్టపడుతుంటారని కొనియాడారు. ఈ సందర్భంగా సీనియర్ కన్సల్టెంట్ యురాలజిస్టు డాక్టర్ రాజగోపాల్, సీనియర్ కన్సల్టెంట్ గాస్ట్రో ఇంటెస్టినల్ సర్జన్ డాక్టర్ ఠాగూర్ మోహన్ గ్రంథిలను ఘనంగా సన్మానించారు.

బస్తీ దవాఖానాలతో పేదలకు మెరుగైన వైద్యం



డాక్టర్లతో సమావేశమైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహయాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: సామాన్యుడికి అతి చెరువలో బస్తీ దవాఖానాలతో పాటు వైద్య పరీక్షలు చేయించుకునేందుకు వీలుగా సకల సౌకర్యాలను ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని బస్తీ దవాఖానాలను కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలిసి సందర్శించారు. డివిజన్‌లోని శాంతినికేతన్ కాలనీ, అంజయ్యనగర్, వార్డు కార్యాలయంలోని బస్తీ దవాఖానాలతో పాటు హస్మత్ పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలపై డాక్టర్లతో చర్చించారు. ప్రజలకు కావాల్సిన అన్నీ మౌలిక సదుపాయలు, మందుల విషయంలో ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని డాక్టర్లను కోరారు. హస్మత్‌పేట లైన్స్‌టౌన్ కాలనీలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇరుకు గదులలో చాలిచాలని వసతులతో ఇబ్బందులు పడుతున్నామని చెప్పడంతో త్వరలో హస్మత్‌పేట మోడల్ మార్కెట్ భవనంలోకి మారేలా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రతి సమస్యను పరిష్కారిస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రపంచ వైద్యుల దినోత్సం సందర్భంగా డాక్టర్లను సత్కారించారు. డాక్టర్ చందర్, డాక్టర్ రవికాంత్, ఈఈ గోవర్ధన్‌గౌడ్, డీఈ బాలకృష్ణ, ఏఈ అరవింద్, వాటర్ వర్క్స్ ఏఈ తేజ, నాయకులు మేకల హరినాథ్, మక్కాల నర్సింగ్‌రావు, మక్కాల సత్యనారాయణ, మక్కాల అశోక్, సునిల్, లలితా బలరాజ్, మట్టిశ్రీను పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



మందులు అందజేస్తున్న మాధవరం కాంతారావు

మోతీనగర్: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు పేర్కొన్నారు. అల్లాపూర్ డివిజన్ రాజీవ్‌గాంధీ నగర్‌లో ముమ్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ.. నిత్యం హడావుడిగా గడిపే ఈ రోజుల్లో చాలా మంది వారి ఆరోగ్యం ఎలా ఉందో కూడా తెలుసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. అలాంటి ఎంతో మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తున్నందుకు ట్రస్టు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని శివశక్తినగర్‌లో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శనివారం మాజీ కార్పొరేటర్ బాబూరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని, స్థానికులకు ఇబ్బంది లేకుండా త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నవీన్ కుమార్, కృష్ణారెడ్డి, అశోక్ కుమార్, మధు, గోపాల శర్మ, వేణుగోపాల్, వెంకట్, వినయ్ పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో పాల్గొనండి

కూకట్‌పల్లి: గత విద్యా సంవత్సరం 2022-23లో 3, 4 తరగతులు చదివిన విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం 2023-24లో 4, 5 తరగతుల్లో క్రీడా పాఠశాలలో అడ్మిషన్ పొందాలనుకునే కూకట్‌పల్లి, బాలానగర్ మండల పరిధిలోని విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్‌పల్లిలో ఈ నెల 4న క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ఆంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన 3, 4 తరగతులు పాసైన విద్యార్థులు స్థానిక కూకట్‌పల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సురేష్‌ను సంప్రదించి క్రీడా పోటీల్లో పాల్గొనాలని తెలిపారు.

ఆకట్టుకుంటున్న కళాసిల్క్ చేనేత హస్తకళా ప్రదర్శన



కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

మోతీనగర్: మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కళాసిల్క్ చేనేత హస్తకళా ప్రదర్శనకు విశేష స్పందన లభిస్తోందని నిర్వాహకుడు వినోద్‌జైన్ తెలిపారు. ఆషాఢ మాసం స్పెషల్ ఆఫర్లతో వివిధ రకాల చేనేత వస్త్రాలు, కాటన్ చీరలు, ఫ్యాన్సీ చీరలు, డిజైనర్ డ్రెస్ మెటీరియల్ చూడిదార్లతో పాటు వివిధ రాష్ట్రాల్లో చేనేత కళాకారులు తయారు చేసిన వస్త్రాలు అందుబాటులో ఉన్నాయి. ఈనెల ప్రతిరోజూ ఉదయం 10 నుంచి రాత్రి 9.30 గంటల వరకు కళాసిల్క్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మోతీనగర్ పరిసర ప్రాంతవాసులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి

భాగ్యనగర్‌కాలనీ: కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లో ఓ గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన ఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. శనివారం మధ్యాహ్నం కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్ కోర్టు దగ్గర ఒక స్క్రాప్ షాపు ముందు సుమారు 50 ఏళ్ల వృద్ధుడు మృతి చెంది ఉన్నాడు. పరిసర ప్రాంతవాసులు పోలీసులకు సమాచారం అందించగా వారు వృద్ధుడి గురించి ఆరా తీయగా ప్రశాంత్‌నగర్ ప్రాంతంలో భిక్షాటన చేస్తూ ఉంటాడని తెలిపారు. తిండి సరిగ్గా లేక, అనారోగ్య సమస్యలతో మృతి చెంది ఉంటాడని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు.

గడపగడపకూ బీజేపీ



కార్యక్రమంలో అర్సనపల్లి సూర్యరావు తదితరులు

కూకట్‌పల్లి: మహాజన సంపత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మేరా భూత్ సబ్‌సే మజ్బూత్ కార్యక్రమాన్ని కూకట్‌పల్లిలోని పోలింగ్ బూత్‌లలో విస్తృతంగా గడపగడపకూ చేపట్టి మోదీ సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరవేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అర్సనపల్లి సూర్యరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 9 సంవత్సరాల మోదీ పరిపాలనలో చేపట్టిన సంస్కరణలు, పథకాలు, అభివృద్ధి గురించి ప్రతి కార్యకర్త ఇంటింటికి తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో బీజేపీని అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నాగరాజు, శక్తి కేంద్రం ఇన్‌చార్జి మల్లేష్, బూత్ అధ్యక్షుడు కోడిచర్ల రాఘవేంద్రరావు, ఉదయ్‌కుమార్, సాయి, బాలకుమార్, దిలీప్ పాల్గొన్నారు.

WANTED FEMALE TEACHERS
To Teach High School
Physics & Biology
KPHB COLONY
9032858238, 8885343978

దావా సమన్లు
IN THE COURT OF THE I ADDL. DIST. JUDGE : GUNTUR
O.S. No. 23 / 2017
Between:
M/s. Veerabhadra Minerals Pvt. Ltd. Rep. by Its MD, G.V. Pratap Reddy & Another ...Plaintiffs
And
Venigalla Vijayalakshmi & Others ...Defendants
To,
D-4: Venigalla Bhavani, W/o. Late V. Naveen.
D-5: Venigalla Priyansh, S/o. Late V.Naveen, being minor Rep. by his mother Venigalla Bhavani, both are R/o. Villa No.6, Lumbini SLN Springs, Kotha Guda, Hyderabad-32.
... ప్రతివాదులకి ది.21-07-2023న ఉ.గం.10-30ని.లకు ...
చాగంటి రఘురామి రెడ్డి,
వాదితరపు న్యాయవాది,
గుంటూరు. సెల్: 9154091969

త్వరగా పనులు పూర్తి చేయాలి



పైప్‌లైన్ లీకేజీని పరిశీలించిన కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి తదితరులు

బాలానగర్: పంచవటి అపార్టుమెంట్స్ వద్ద తాగు నీటి పైప్‌లైన్ లీకేజీ కావడంతో నీరు వృథాగా పోతోందని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి దృష్టికి స్థానికులు తీసుకువచ్చారు. దీంతో ఆయన శనివారం స్వయంగా పర్యవేక్షించి అధికారులకు సమాచారం అందించి పైప్‌లైన్‌ను మరమ్మతులు చేపట్టాలన్నారు. ఆయన మాట్లాడుతూ.. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పైప్‌లైన్ లెవెల్స్ సరిచూసుకుంటూ, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. కాంట్రాక్టర్ స్వామి, బీఆర్‌ఎస్ నాయకులు యాదగిరి, చంద్రశేఖర్‌గుప్తా, ప్రేమ్‌కుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

మ్యాన్‌హోళ్ల మూతలు తెరవకుండా చర్యలు తీసుకోవాలి




వసంత్‌నగర్ పార్కును పరిశీలించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ డివిజన్‌లోని వసంత్‌నగర్ పార్కును శనివారం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఏదైనా ఇబ్బంది ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. అనంతరం వర్షాకాలం దృష్ట్యా నీరు రోడ్లుపై నిలిచిపోకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా మ్యాన్‌హోళ్లకు సంబంధించి ఎక్కడా కూడా తెరిచి ఉండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రజలు కూడా వర్షం వచ్చినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వసంత్‌నగర్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ విభాగం వర్క్ ఇన్‌స్పెక్టర్ బ్రహ్మయ్య, అర్బన్ ఫారెస్ట్రి విజయశ్రీ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

కేపీహెచ్‌బీకాలనీ: అనారోగ్య కారణాలతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శనివారం ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్‌లోని ఎల్‌ఐజీ180/3 గృహంలో చాకలి రమేష్ (43) కుటుంబం నివాసం ఉంటుంది. డ్రైవర్‌గా పనిచేస్తున్న రమేష్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. గతనెల 29న సాయంత్రం ఐదు గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లిన రమేష్ తిరిగి రాలేదు. రమేష్ ఆచూకీ కోసం కుటుంబసభ్యులు గాలిస్తుండగా శనివారం ఉదయం స్థానికంగా ఉన్న లక్కీ రెస్టారెంట్ ఎదురుగా గల చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అమృతమూర్తికి అశ్రుతాంజలి



జననం : 28-11-1942
మరణం : 23-06-2023
కీ.శే. గాదిరెడ్డి హేమసుందరరెడ్డి గారు
లింగవరం, గుడివాడ మండలం
మీ ప్రతీ ఆలోచన మా గురించే అని మురిసిపోయేవాళ్ళం... కానీ మీ ప్రతి ఆలోచనను మా జ్ఞాపకంగా మిగులుస్తారని అనుకోలేదు. మీరు మా మధ్య లేరనే మాట మా శ్వాసకు అడ్డుపడుతుంది. మీరు మా మధ్య లేకున్నా, మీరు పంచిన ఆప్యాయతానురాగాలు, మీ ఆదర్శభావాలు, మధుర జ్ఞాపకాలు మాకు ఎప్పటికీ చిరస్మరణీయం. మీ పవిత్రాత్మకు శాంతిని చేకూర్చమని భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో నివాళులు అర్పిస్తున్నాము.
అన్న - వదిన : గాదిరెడ్డి రామలింగారెడ్డి - గాదిరెడ్డి ప్రభావతి
తమ్ముడు - మరదలు : గాదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి (లేటు) - గాదిరెడ్డి జయలక్ష్మి
కుమార్తెలు - అల్లుళ్ళు :
మలిరెడ్డి వేదవతి - మలిరెడ్డి శ్రీనివాసరెడ్డి
మలిరెడ్డి కృష్ణకుమారి - మలిరెడ్డి పరమేశ్వరరెడ్డి
మనుమలు : మలిరెడ్డి రాజీవ రెడ్డి, మలిరెడ్డి రాహుల్ రెడ్డి,
మలిరెడ్డి సాయిసుభాష్ రెడ్డి
మనుమరాలు : మలిరెడ్డి ప్రియాంకా రెడ్డి
మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు
పెదకర్మ : ది. 5-7-2023 బుధవారం నాడు గుడివాడ రూరల్ మండలం, లింగవరం రోడ్డులోని కె-కన్వెన్షన్ నందు జరుపబడును. కావున తెలియజేయడమైనది. సెల్ : 93472 61737

ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్ష



కూకట్‌పల్లిలో గ్రూప్-4 పరీక్షకు హాజరైన అభ్యర్థులు



పరుగెత్తుకుంటూ పరీక్ష హాల్‌కు వెళ్తున్న అభ్యర్థి

మూసాపేట: కూకట్‌పల్లి పరిధిలోని పలు సెంటర్లలో శనివారం నిర్వహించిన గ్రూప్-4 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 13 సెంటర్‌లలో 5154 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కాగా 1614 మంది హాజరు కాలేదు. అయితే 13 మంది అభ్యర్థులు ఆలస్యంగా రావటంతో వారిని పరీక్షకు అనుమతించలేదు. వివేకానంద డిగ్రీ కళాశాలలో ఆరుగురు, అవినాష్ కళాశాలలో ఐదుగురు, ప్రతిభ ఉమెన్స్ కళాశాలలో ఒక్కరు, ప్రతిభ పీజీ కళాశాలో ఒక అభ్యర్థి ఆలస్యంగా వచ్చారు. వీరిలో ఒక్కరు నిమిషం ఆలస్యంగా వచ్చాడు. మరికొందరు 5 నుంచి 8 నిమిషాల ఆలస్యంగా పరీక్షా కేంద్రానికి చేరుకోవటంతో పరీక్షకు అనుమతించలేదు. ఘట్‌కేసర్, నాగోల్, ఇతర దూర ప్రాంతాల నుంచి రావటం వల్ల బస్సులు, మెట్రో రైలులో రావటంతో ఆలస్యం అయిందని అభ్యర్థులు తెలిపారు. మెట్రో రైలు స్టేషన్‌లో టిక్కెట్ కౌంటర్ వద్ద భారీ లైన్‌లు ఉండటంతో ఆలస్యం జరిగిందని వివరించారు.



గుడి ప్రాంగణంలో ఉయ్యాల కట్టి పడుకోబెడుతున్న తాత

ఉయ్యాల ఊపుతూ..

ఆదిలాబాద్ జిల్లా, పాలెకానాకు చెందిన సుభాష్, శిల్ప దంపతులు ఇద్దరు గ్రూపు-4 పరీక్షకు హాజరయ్యారు. వీరిలో సుభాష్‌కు చందానగర్‌లో సెంటర్‌లో పరీక్ష రాస్తున్నారు శిల్పకు కూకట్‌పల్లిలోని ప్రతిభ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో పరీక్ష రాసింది. ఈ దంపతులకు 11 నెలల పాప ఉండటంతో ఆదిలాబాద్ నుంచి పాపతో పాటు తన తండ్రి చౌహాన్ రోహిత్‌దాస్‌ను తీసుకువచ్చి పసిపాపను ఆయనకు అప్పగించి పరీక్షకు వెళ్లింది. దీంతో తండ్రి పక్కనే ఉన్న పోచమ్మ తల్లి ఆలయంలో చీరతో ఉయ్యాల కట్టి పసిపాపను నిద్ర పుచ్చారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912225462
9705444132